క్లుప్తంగా

కురుమలు సంఘటితం కావాలి

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

బచ్చన్నపేట: కురుమలు సంఘటితం కావాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం మండలంలోని కొడవటూర్ గ్రామంలోని సిద్దేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చేర్యాల నియోజకవర్గ కురుమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, ఆలయ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, ఏఐఎఫ్‌బీ రాష్ట్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ అందె బీరయ్య, సోషల్ మీడియా కన్వీనర్ అందె నానీ తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ నిర్మించాలి

జనగామ రూరల్: పట్టణంలోని హైదరాబాద్ ఎన్‌హెచ్ బైపాస్ రోడ్డుపై అండర్‌పాస్ వెంటనే నిర్మించాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు పందిళ్ల కల్యాణి కోరారు. సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహ దీక్షలు బుధవారం 34వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ స్పందించి అండర్‌పాస్ నిర్మించాలని కోరారు. ఎర్ర రజిత, పంగ సుజాత, గుండె రేణుక, బూడిద సంపత్ చిట్యాల అంజయ్య, ముక్కు స్వామి, గడిపల్లి బాలస్వామి పాల్గొన్నారు.

మినరల్ వాటర్ పంపిణీ ప్రారంభం

పాలకుర్తి: పాలకుర్తి సోమేశ్వరాలయంలో నిర్వహిస్తున్న శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తుల కోసం ఫ్యామిలీ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ బాటిళ్ల పంపిణీని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తుల దాహం తీర్చేందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మినరల్ వాటర్ బ్యాటిళ్లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు పాల్గొన్నారు.

పేదలకు పట్టాలివ్వాలి

జఫర్‌గఢ్: కూనూర్ గ్రామంలోని ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు వెంటనే పట్టాలివ్వాలని ధ చేంజ్ ఫౌండేషన్ ఎన్‌జీఓ చైర్మన్ కలకోటి సునీల్ ప్రభుత్వాన్ని కోరారు. గ్రామంలో పేదలతో కలిసి మాట్లాడారు. గ్రామంలోని 875 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకుని 30 ఏళ్లుగా నివాసముంటున్నారని, వారికి వెంటనే పట్టాలివ్వాలని అన్నారు. ఈ విషయమై ఇప్పటికే సంబంధిత ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా వినతిపత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. వెంకటమ్మ, రజిత, బాబు, కోమల, కిష్టయ్య పాల్గొన్నారు.

వైభవంగా సుదర్శన హోమం



చిల్పూరు: చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ సుదర్శన హోమం, స్వామి వారికి మాసకల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ శ్రీధర్‌రావు, జూనియర్ అసిస్టెంట్ మోహన్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

రఘునాథపల్లి: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ట్రెయినీ ఎస్సై సోని అన్నారు. శ్రీమన్నారాయణపురంలో వరంగల్ జాగృతి పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన పోలీస్ కళాజాతాలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఏఎస్సై బి కట్టమల్లు, కళాబృందం ఇన్‌చార్జ్, ఏఎస్సై నాగమణి, హెడ్ కానిస్టేబుల్ విలియమ్, పాల్గొన్నారు.

జనగామ: మార్కండేయ దేవాలయంలో..



జనగామ: గుండ్లగడ్డ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో..



జనగామ: పాతబీటు బజార్ రామలింగేశ్వరాలయంలో..



నర్మెట: శివాలయంలో..



మార్మోగిన శివనామస్మరణ

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ఆలయాలు హరహర మహాదేవ శంభోశంకర..శివోహం..శివోహం. ఓం నమఃశివాయ నామస్మరణతో మార్మోగాయి. లింగ రూపంలోని భోలా శంకరుడికి భక్తులు, ప్రముఖులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి జాగరణలు చేశారు. పలు ఆలయాల్లో వేంకటేశ్వరస్వామి, వీరభద్రస్వామి, శివపార్వతులు తదితర దేవుళ్లకు ఘనంగా కల్యాణం నిర్వహించారు. కాగా, బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ సిద్ధేశ్వర ఆలయంలో దర్శనం కోసం లైనులో నిలుచున్న మహారాష్ట్రకు చెందిన భక్తురాలు ఖాసీంబీ సొమ్మసిల్లి పడిపోగా సీఐ అబ్బయ్య చూసి స్పందించి ఆమెకు త్వరగా దర్శనం కలిగేలా చూశారు. ఆయా ఆలయాల్లో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



బచ్చన్నపేట: కొడవటూరు సిద్ధేశ్వరాలయంలో బారులుదీరిన భక్తులు



పాలకుర్తి టౌన్: సోమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు



జనగామ: సంతోషిమాత ఆలయంలో..



బచ్చన్నపేట: పూజలు చేస్తున్న భక్తులు



చిల్పూరు: పల్లగుట్ట శివాలయంలో..



పాలకుర్తి టౌన్: పూజలు చేస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి



నర్మెట: మచ్చుపహాడ్ శివాలయంలో..



నిడిగొండలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



స్టేషన్‌ఘన్‌పూర్: పాంనూరులో..



జనగామ: క్యూలో వేచి ఉన్న భక్తులు



జఫర్‌గఢ్: తిడుగు ఆలయంలో..



రఘునాథపల్లి: ఖిలాషాపూర్‌లో..



దేవరుప్పుల శివాలయంలో..



కొడకండ్ల: శివపార్వతుల కల్యాణంలో భక్తులు



జనగామ: సీతారామచంద్రస్వామి ఆలయంలో శివకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



పాలకుర్తి: బమ్మెరలోని శివాలయంలో పూజ చేస్తున్న సోమలక్ష్మి



బచ్చన్నపేట: సొమ్మసిల్లి పడిపోయిన భక్తురాలు



జనగామ రూరల్: చీటకోడూరులో పూజలు చేస్తున్న మార్కెట్ చైర్మన్ శివరాజ్

గుంతల పూడ్చివేత

సాక్షి ఎఫెక్ట్..

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్‌లో ప్రధాన బీటీ రోడ్లపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారగా ప్రజలు పడుతున్న ఇబ్బందులపై 'గుంతలమయంగా బీటీ రోడ్లు' శీర్షికన సాక్షి దినపత్రికలో బుధవారం ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు వెంటనే స్పందించారు. రోడ్డుపై పెద్దగా ఏర్పడిన గుంతలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులకు గుర్తించిన ఆర్అండ్‌బీ అధికారులు బుధవారం ఉదయం క్రషర్ డస్ట్‌తో పూడ్చి వేయించారు. స్థానిక రైల్వేస్టేషన్ నుంచి వివేకానంద చౌరస్తా, శివునిపల్లి అంబేడ్కర్ సెంటర్, ఘన్‌పూర్ శివాజీ చౌక్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న గుంతలను తాత్కాలికంగా పూడ్చివేశారు. ప్రస్తుతం తాత్కాలికంగా గుంతల పూడ్చివేత చేపట్టామని, త్వరలో బీటీ వేసి పూర్తిస్థాయిలో మరమ్మత్తు పనులు చేయిస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. కాగా, రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంతలపై సాక్షిలో ప్రత్యేక కథనం రావడం, అధికారులు వెంటనే స్పందించడంపై ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



గుంతలను పూడ్చివేస్తున్న సిబ్బంది

తప్పిపోయిన మహిళను అప్పగించిన 'సఖి'



మహిళను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న నిర్వాహకులు

జనగామ : ఏడాది కిందట ఇంట్లో కనిపించకుండా పోయిన ఓ మహిళ.. వారం క్రితం జనగామలో ప్రత్యక్షమైంది. బస్టాండ్ ఏరియాలో తిరుగుతున్న ఆమెను చూసిన స్థానికులు సఖి సెంటర్‌కు సమాచారం అందించారు. స్పందించిన అధికారులు వెంట తీసుకెళ్లి భద్రత కల్పించారు. అనంతరం వివరాలు సేకరించి భర్తకు అప్పగించారు. అధికారులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. జార్ఖండ్ రాష్ట్రం సోనావా జిల్లా వెస్ట్ సింగ్భూమ్‌కు చెందిన ఓ మహిళ గతేడాది ఇంట్లో నుంచి బయలు దేరి నేరుగా జనగామకు చేరుకుంది. సఖి సెంటర్‌కు అందిన సమాచారంతో ఆమెను చేరదీసి వివరాలు ఆరా తీశారు. జార్ఖండ్ సఖి సెంటర్ అధికారులతో సంప్రదింపులు జరిపి, అక్కడి రెడ్ క్రాస్ సొసైటీ సహకారం తీసుకున్నారు. మహిళా ఫొటో, అడ్రస్ వివరాలు, జనగామ సఖి సెంటర్ ఫోన్‌నంబర్‌తో సోషల్ మీడియా ద్వారా వైరల్ చేయడంతో జార్ఖండ్‌లో ఉన్న మహిళ భర్తకు సమాచారం చేరింది. ఏడాది కింద కనిపించకుండా పోయిన భార్యగా భర్త ఫోన్ చేసి జనగామ సఖి సెంటర్ అధికారులకు చెప్పాడు. బుధవారం జార్ఖండ్ నుంచి భర్త, కుటుంబ సభ్యులు రాగా పోలీసుల ఆధ్వర్యంలో బాధిత మహిళను వారికి అప్పగించారు. ఏడాది నుంచి భార్య గురించి వెతుకుతున్నా.. క్షేమంగా అప్పగించి తమ కుటుంబంలో వెలుగు నింపారు.. సఖి సెంటర్ అధికారులకు రుణపడి ఉంటామని భర్త భావోద్వేగంగా చెప్పారు. ఇదిలా ఉండగా రెండేళ్ల క్రితం కూడా సఖి సెంటర్ నిర్వాహకులు జార్ఖండ్‌కు చెందిన మరో మహిళ తప్పిపోయి ఇక్కడకు రాగా, క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ, ఎన్జీఓ ప్రతినిధులు, వారికి సలహాలు, సూచనలు ఇచ్చారు.

ఆర్థిక సాయం



తరిగొప్పుల: సోలిపూర్ గ్రామానికి చెందిన పాండ్యాల బుచ్చయ్య అప్పుల బాధతో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దండెం ప్రకాశం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు బాధిత కుటుంబసభ్యులను బుధవారం పరామర్శించి రూ.10,500 సాయం అందజేశారు. శ్రీనివాస్, రాజు, గుంటి వెంకటేష్, చెవిటి రాజు, నందరబోయిన ఐలయ్య, తాతినేని రాజు, పండుగ యాదగిరి, పల్లె నర్సింహులు, సిద్ధులు, సతీష్, వంగరాజు, దండెం రాజు, పరుశరాములు, కుమార్, క్రాంతికుమార్, రాకేష్ పాల్గొన్నారు.

జలబిందె, హుండీ బహూకరణ



రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్‌లో శివరాత్రిని పురస్కరించుకుని గ్రామానికి చెందిన మేడిపల్లి మదార్–లక్ష్మి దంపతులు, కుటుంబ సభ్యులు బుధవారం స్థానిక హనుమత్ సమేత రామలింగేశ్వర ఆలయానికి జలబిందె, తిజోరి (హుండీ) బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు బెలిగిన శివప్రసాద్ మంత్రోచ్ఛరణాలతో జలబిందె, తిజోరి ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. పోకల శ్రీనివాస్, మేడిపల్లి మహేష్, మేడిపల్లి నరేష్, శింగారపు శివరాములు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం



కల్యాణంలో స్వామివారికి మొక్కుతున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి



స్వామివారికి తలంబ్రాలు తీసుకొస్తున్న అదనపు కలెక్టర్, డీసీపీ తదితరులు

● పల్లకీ మోసిన ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి

బచ్చన్నపేట/పాలకుర్తిటౌన్: మహాశివరాత్రిని పురస్కరించుకుని శివపార్వతుల కల్యాణం బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ సిద్ధేశ్వరాలయంలో, పాలకుర్తిలోని సోమేశ్వరాలయంలో అర్చకుల మంత్రోచ్ఛరణల నడుమ ఘనంగా నిర్వహించారు. కొడవటూర్‌లో నిర్వహించిన కల్యాణంలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పల్లకీ మోయగా, తహసీల్దార్ ప్రకాశ్‌రావు స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించారు. అలాగే సోమేశ్వరాలయంలో నిర్వహించిన కల్యాణంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్ దంపతులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకువచ్చారు. ఆయా కార్యక్రమాల్లో చేర్యాల మార్కెట్ చైర్ పర్సన్ నల్లనాగుల శ్వేత, ఈఓ సల్వాది మోహన్‌బాబు, జాతర సీఎఫ్ఓ భాగం లక్ష్మీప్రసన్న, ఆర్డీఓ డీఎస్ వెంకన్న, అర్చకులు అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు 'భారతి సిమెంట్' సేవ

పాలకుర్తిటౌన్: మహా శివరాత్రిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనరసింహ ఆలయంలో బ్రహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కాగా, బుధవారం ఆలయ దర్శనానికి వచ్చే భక్తుల దాహార్తి తీర్చేందుకు భారతి సిమెంట్ వాటర్ ప్యాకెట్లను అందించింది. జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఆలయ ఈఓ మోహన్ బాబుల చేతుల మీదుగా భక్తులకు మంచినీటి ప్యాకెట్లు వితరణ చేశారు. కార్యక్రమంలో ఏసీపీ నర్సయ్య, పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, చిల్పూరు దేవస్థాన ఈఓ లక్ష్మీప్రసన్న, ఎస్సై పవన్‌కుమార్, రవళి ట్రేడర్స్ నిర్వాహకులు రాపాక సోమశేఖర్, అర్చకులు దేవగిరి అనిల్ కుమార్ శర్మలు తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ప్యాకెట్లు అందజేస్తున్న డీసీపీ

కేసు నమోదు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని బెల్ట్ షాపుపై పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. మండల కేంద్రానికి చెందిన యాద రాములు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా అనుమతులు లేకుండా బెల్ట్ షాపు నిర్వహిస్తున్నాడే సమాచారంతో బుధవారం పోలీసులు దాడులు నిర్వహించి రూ.17 వేల విలువగల 25 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. బెల్ట్ నిర్వహిస్తున్న యాద రాములుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

కడియంపై కేటీఆర్ విమర్శలు సరికాదు

● కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బెలిదె వెంకన్న

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ఎస్ గాలిలో గెలిచాడంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నియోజవకర్గంలో కడియం శ్రీహరి గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బెలిదె వెంకన్న అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో బుధవారం ఆయన విలేకరుతో మాట్లాడారు. కడియంపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కడియం శ్రీహరి గాలిలో గెలిచాడని కేటీఆర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని, బీఆర్ఎస్ గాలి వీస్తే మెజార్టీ ఎమ్మెల్యేలు గెలిచి అధికారంలోకి రావాలి కదా అని ప్రశ్నించారు. గాలిలో కాదు ఎదురుగాలిలో గెలిచిన నాయకుడు కడియం శ్రీహరి అని, రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీస్తుంటే కడియం తన బ్రాండ్‌తో గెలిచాడని, కడియంను నమ్మి ప్రజలు పట్టం కట్టా రని గుర్తు చేశారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కడియం భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని, ఒక వేళ ఉప ఎన్నికలు వస్తే డాక్టర్ రాజయ్యకు టికెట్ ఇచ్చే దమ్ము కేటీఆర్‌కు ఉందా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమని, కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాది కాలంలోనే వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు తీసుకువచ్చారన్నారు. అత్యంత అసమర్థ, అవినీతి నాయకుడు డాక్టర్ రాజయ్య అయితే సమర్థవంతమైన ప్రజానాయకుడు కడియం అన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్నవారికే కండువాలు కప్పి బీఆర్ఎస్‌లో చేరికలు అని చెప్పుకోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధే ఎజెండాగా పనిచేస్తున్నారని తెలిపారు. తంబటి కిషన్‌రాజ్, జీడి రమేష్, జీడి ప్రసాద్, పల్లె రవీందర్, పొగాకు సోమయ్య, రమణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బెలిదె వెంకన్న

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

● కట్టుబట్టలతో మిగిలిన కుటుంబీకులు
● ఆదుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి

జఫర్‌గఢ్ : ఇంట్లో ఎవరు లేని సమయంలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని ఇల్లు దగ్ధమైంది. దీంతో బాధిత కుటుంబ సభ్యులు తీవ్రంగా నష్టపోవడంతో పాటు కట్టుబట్టలతో మిగిలిన సంఘటన మండలంలోని కోనాయిచలంలో బుధవారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబీకులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కోనాయిచలం గ్రామానికి చెందిన అన్నదమ్ములు జోగు బాబు, రాజు తమ పెంకుటింట్లో ఉంటూ కూలిపని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో శివరాత్రి పండుగ వేళ ఉదయాన్నే ఇంట్లో పూజలు చేసి తమ సమీప బంధువు చనిపోతే ఇంటికి తాళాలు వేసి కుటుంబ సభ్యులంతా వెళ్లిపోయారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. దీంతో ఇంట్లోని దుస్తువులు, వంటపాత్రలు, బీరువాలు, బియ్యం, బంగారం, నగదుతో పాటు ఇంట్లోని వస్తువులు, ఇంటిపై కప్పు కూడా దగ్ధమైంది. పొగలు చూసిన ఇరుగు పొరుగు వారు వెంటనే తాళం పగులగొట్టి ఇంట్లోకి వెళ్లి చూడగా అప్పటికే సామగ్రి పూర్తి దగ్ధమైంది. ఈ విషయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు తెలపడంతో ఇంటికి చేరుకొని బోరున విలపించారు. కట్టుబట్టలు తప్ప, ఇంట్లోని వస్తువులు కాలి బూడిదయ్యాయని కుటుంబ సభ్యులు రోదించారు. నష్టపోయిన బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పరంగా ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



నిరాశ్రయులైన బాధిత కుటుంబ సభ్యులు



దగ్ధమైన పెంకుటిల్లు

ఆలయ అభివృద్ధికి విరాళం

నర్మెట: మండలకేంద్రంలోని దుర్గామాత ఉత్సవాలను మార్చి 1, 2 తేదీల్లో నిర్వహించనుండగా బూస అంజయ్య ఆధ్వర్యంలోని ఆలయ కమిటీ నెల రోజులుగా అభివృద్ధి పనులను చేపట్టారు. ఈ సందర్భంగా శాలివాహన కుమ్మర్ల సంఘం రూ.50,116, ఎస్సీ కమ్యూనిటీ రూ.30,116, మాజీ ఎంపీటీసీ కల్యాణం లలిత మురళి దంపతులు రూ.15,116, లక్ష్మయ్య కుమారుడు కొన్నె అంజయ్య రూ.5,116 ఆలయకమిటీకి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జంగిటి అంజయ్య, కొన్నె చంద్రయ్య, గడ్డం నర్సయ్య, కొన్నె వెంకటయ్య, పులి కనకయ్య, కొన్నె సిద్దులు, కాతా పవన్ కల్యాణ్, కొన్నె యాదగిరి, పులి సురేష్, గడ్డం మల్లయ్య, పొన్నం బాలకృష్ణ, రాజిరెడ్డి, ఇమ్మడి గాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న కుమ్మర్ల సంఘం సభ్యులు